



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 20 మే 2025 పేజీలు 9


## అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి పనుల్లో
# జాప్యం ఉండకూడదు : కలెక్టర్ గౌతం

### డిసెంబరు 2025 నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,19):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న టిమ్స్ (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్) ఆసుపత్రి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా, నిర్దిష్ట గడువులోనే పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్మాణ వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు 90 శాతం పనులు పూర్తయ్యాయని, మరో రెండు నెలల్లో మిగతా నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. కొన్ని చోట్ల రీడిజైన్ కారణంగా అదనపు నిధుల అవసరం ఏర్పడిందని కూడా తెలియజేశారు. మిగతా 2లో

## ప్రభుత్వానికే ధాన్యాన్ని అమ్మండి
# రు. 500 బోనస్ పొందండి

### – మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 19): రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు కాకుండా ప్రభుత్వానికి అమ్మడం ద్వారా క్వింటాల్ దిగుబడికి రు. 500 బోనస్ పొందవచ్చని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పాలకవర్గంతో కలిసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ ఖాన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయిస్తే క్వింటాలుకు రు. 2320 తో పాటుగా 500 రూపాయలు అదనంగా పొందవచ్చన్నారు. ప్రైవేటు వ్యాపారులు రైతులకు మాయమాటలు చెప్పి నష్టపరిచే అవకాశాలున్నాయని, రైతులు వారి మాటలు నమ్మకుండా ప్రభుత్వానికే దాన్యాన్ని విక్రయించాలని సూచించారు. యార్డులో ఉన్న ప్రైవేటు వ్యాపారులతో రైతుల నుండి మద్దతు ధర కంటే తక్కువగా దాన్యాన్ని సేకరించరాదని హెచ్చరించారు. మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి
# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి...

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి - ప్రజావాణికి 119 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 19):ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. మిగతా 2లో

# ఆర్కపల్లిలో వైభవంగా కామరాతిదేవి, బీరప్పస్వామి కళ్యాణోత్సవం

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, పుడ్ కమీషన్ చైర్మన్, జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు, వివిధ పార్టీల నేతలు, భక్తులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 19): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో సోమవారం కురుమసంఘం ఆధ్వర్యంలో బీరప్ప, కామరాతిదేవి కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మిగతా 2లో

# ఆర్కపల్లిలో వైభవంగా కామరాతిదేవి, బీరప్పస్వామి కళ్యాణోత్సవం



**మొదటిపేజీ తరువాయి...** మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అదే విధంగా మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి నిరంజన్‌జీ తదితరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, అదే విధంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సూధినిఆ తిరుమల్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల వెంకటయ్యగౌడ్, కృష్ణారెడ్డి తదితరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల బిజెపి నాయకులతో కలిసి జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కురుమసంఘం నాయకులు కాస పర్వతాలు తదితరులతో కలిసి బీరప్పస్వామిని దర్శించుకొని వారు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కురుమసంఘం నాయకులు ముఖ్య అతిథులను కురుమల సంప్రదాయ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి స్వామివారి పూజల అనంతరం ఆలయ అభివృద్ధికి 10వేల రూపాయల విరాళం కురుమసంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా నేతల వెంట వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు, కురుమసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 19): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సోమవారం మండలంలోని అగర్‌మియాగూడ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గూడులేని పేదలకు సొంతిటి కల నెరవేస్తున్నందున లబ్దిదారుల కుటుంబాలలో సంతోషం వెల్లి విరుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఈర్లపల్లి దిలీప్‌రెడ్డి, కమిటీ సభ్యులు నర్సింహ, శశికళ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ అక్రమ వెంచర్‌లో హద్దురాళ్ళు మాయం

## "సూర్య ఎఫెక్ట్"

మాడ్గుల, మేజర్ న్యూస్ ( మే 19): మాడ్గుల మండలం ఇర్విన్ ప్రభుత్వాసుపత్రి పక్కన సర్వేనెంబర్ 460లోని వ్యవసాయభూమిలో గత కొన్నిరోజుల క్రిందట కొందరు రియాల్టర్లు హద్దురాళ్ళు ఏర్పాటుచేసి గుట్టుగా గుంటల చొప్పున ప్లాట్లు విక్రయిస్తున్నట్లు సోమవారం **సూర్య దినపత్రికలో** పతాక శీర్షికన వెలువడ్డ " అక్రమ వెంచర్లకు అడ్డాగా ఇర్విన్ రెవెన్యూ శివారు " కథనంతో సదరు అక్రమ వెంచర్ లోని హద్దురాళ్ళు మధ్యాహ్నం కల్లా మాయమయ్యాయి. ఈ మేరకు సూర్య కథనంపై ఇర్విన్ పంచాయతి కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి గ్రామపంచాయతి సిబ్బందితో కలిసి ప్రభుత్వాసుపత్రి పక్కన ఉన్న వెంచర్ ను పరిశీలించగా అప్పటికే ఆ వెంచర్ లోని హద్దురాళ్ళు తొలగించబడ్డట్లు గుర్తించారు. ఈ వెంచర్ లో సోమవారం ఉదయం వరకు ఉన్న హద్దురాళ్ళు సూర్య కథనంతో తొలగించబడడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ప్లాట్లు విక్రయించి సామాన్య ప్రజలను మోసం చేయకుండ సంబంధితశాఖల అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించాలని గ్రామస్థులు కోరారు.



అక్రమ వెంచర్‌ను పరిశీలిస్తున్న పంచాయతి కార్యదర్శి

### ప్రభుత్వానికే ధాన్యాన్ని అమ్మండి

# రు. 500 బోనస్ పొందండి

**మొదటిపేజీ తరువాయి...** రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా మార్కెట్ కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని, 24 గంటలు రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. ప్రతి విషయాన్ని తమకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని రైతులను కోరారు. రైతులు దాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు తేమ శాతం 17 ఉడకుండా చూసుకుని సరైన మద్దతు ధర పొందేలా చూసుకోవాలన్నారు. వ్యాపారుల ఉచ్చులో పడకుండా రైతులకు అండగా మార్కెట్ కమిటీ నిలుస్తుందన్నారు. ప్రైవేటు వ్యాపారుల కోనుగోళ్లకు సంబందించి ప్రతి రోజు టెండర్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరక్టర్లు కరుణాకర్, మల్లేష్, భరత్ లాహోటి, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, రామకృష్ణ తదితరులున్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి...





**మొదటిపేజీ తరువాయి...** ప్రజావాణిలో (119) దరఖాస్తులు రాగా రెవిన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఇర్రిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డు, పశు సంవర్దక, డీఆర్ డిఓ(పెన్షన్), పోలీస్ శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి పనుల్లో

# జాప్యం ఉండకూడదు : కలెక్టర్ గౌతం



**మొదటిపేజీ తరువాయి...**

**అనుమతుల విషయమై స్పష్టత**

అటవీ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా , పర్యావరణ శాఖ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ వంటి సంస్థల నుండి అవసరమైన అనుమతులు ఇప్పటికే లభించాయని సంబంధిత అధికారులు తెలిపారు. విద్యుత్, నీటి కనెక్షన్లు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి స్థాపనకు అనుమతిని జారీ చేసినట్టు వివరించారు.

**వైద్య విద్యా సదుపాయాలకు ప్రాధాన్యం**

ఈ ఆసుపత్రిలో టీచింగ్ హాస్పిటల్, నర్సింగ్ కాలేజీ నిర్మాణం కూడా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు నాణ్యమైన వైద్యం కలిసివచ్చే విధంగా అత్యాధునిక పరికరాలతో కూడిన వైద్య సేవలు అందించనున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు కానున్న ఫర్నిచర్, ఆధునిక మెడికల్ ఎక్విప్‌మెంట్, ఆపరేషన్ థియేటర్లపై కలెక్టర్ గౌతం వివరాలు అడగగా, సంబంధిత ఒప్పందాల ప్రకారం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

**నిర్ణీత గడువు లోపు పూర్తి కావాలన్న ఆదేశం** డిసెంబరు 2025 నాటికి ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌతం స్పష్టం చేశారు. అవసరమైతే డీఎంఎ అనుమతుల కోసం సంబంధిత అధికారులతో చర్చిస్తానని కూడా తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ.ఉమా గౌరీ, ఆర్ అండ్ బీ ఈఈ'ఎస్ వనజ, శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ తహసీల్దార్ రాములు, కాంట్రాక్టర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసెలను తొలగించిన అధికారులు...

- గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టాలి ఇచ్చిందని బాధితుల ఆవేదన
- కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు మేడిపల్లి మండల తహసీల్దార్ హసీనా



**మేడిపల్లి మేజర్ న్యూస్ మే 19**
మేడిపల్లి మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించినా కబ్జాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని మేడిపల్లి మండల తహసీల్దార్ హసీనా పేర్కొన్నారు. సోమవారం మేడిపల్లి మండలంలోని పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని వినాయక నగర్లోని ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 103లోని భూమిలో కొందరు స్థానికులు గుడిసెలు వేయడంతో సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు సంగటన స్థలానికి చేరుకొని జేసీబి సాయంతో అక్రమంగా వేసిన గుడిసెలను తొలగించారు. 2007లో అప్పటి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి 60 గజాల చొప్పున పట్టాలను ఇచ్చారు. కానీ అప్పటినుండి ల్యాండ్ పొజిషన్ చూపించలేదని బాధితులు వాపోయారు. ల్యాండ్ కోసం నాటినుంచి నేటివరకు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించినా హామీలను ఇస్తున్నారు తప్ప తమకు ఎవ్వరు న్యాయం చేయడులేదని, తమకు కెటాయించిన స్థలంలోనే గుడిసెలను వేసుకున్నామని మాకు న్యాయం చేయాలని బాధితులు మొరపెట్టుకున్నారు. కూల్చివేతల కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలంలో వెలసిన గుడిసెలను కూల్చివేస్తున్న అధికారులు



# భారతి సిమెంట్ ఆధ్వర్యంలో తాపీమేస్త్రీలకు ప్రమాద బీమా...



భారతీ సిమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన తాపీ మేస్త్రీల సమావేశంలో రూ.1లక్ష ప్రమాధ భీమా బాండ్లను అందిస్తున్న దృశ్యం

**మేడిపల్లి మేజర్ న్యూస్ మే 19:**
మేడిపల్లి సిమెంట్ వ్యాపారంలో తిరుగు లేని సంస్థగా ఎదుగుతున్న భారతీ సిమెంట్ భారతీ అల్ట్రాపాస్ట్ సిమెంట్ పేరుతో పాస్ట్ సెట్టింగ్ సిమెంట్ లీస్టార్ గ్రేడ్ సిమెంటును తెలంగాణాలో విడుదల చేసిందని ఆ సంస్థ టెక్నికల్ మేనేజర్ సునిల్ తెలిపారు. మేడిపల్లిలో సవేరా ఏజెన్సీస్ డీలర్ షాపులో తాపీ మేస్త్రీల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న 150 మంది తాపీ మేస్త్రీలకు ఒక్కొక్కరికి రూ.1లక్ష ప్రమాధ బీమా బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ టెక్నికల్ మేనేజర్ సునిల్ మాట్లాడుతూ మార్కెట్లలో లభించే ఇతర సిమెంటులతో పోలిస్తే భారత అల్ట్రాపాస్ట్ నిర్మాణాల ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. అల్ట్రాపాస్ట్ ముఖ్యంగా స్లాబ్లు పిల్లర్లు బ్రిడ్జిలు మరియు రహదారులకు సరైన ఎంపిక అని పేర్కొన్నాను. ఆల్ట్రాపాస్ట్ వినియోగదారులకు 'ఉచిత సాంకేతిక సాహాయం అందజేస్తామని స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిష్ణాతులైన భారతీ సిమెంటు ఇంజనీర్లు సైటు వద్దకే వచ్చి సహాయపడుతారని తెలిపారు మార్కెట్లో లభించే ఇతర సిమెంట్లతో పోల్చితే భారతీ అల్ట్రాపాస్ట్ సిమెంట్ 20 రూపాయలు అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. డీలర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... భారతీ సిమెంట్ సర్వీస్ చాలా పాస్టుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిస్టెంట్ వైస్ ప్రసిడెంట్ కొండల్ రెడ్డి బీడ్ మేనేజర్ సతీష్రజ్ టెక్నికల్ ఆఫీసర్ మహమ్మద్ సహేర్ బట్టి, తాపీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి...

- దరఖాస్తులకు నేడు చివరి తేదీ
- ప్రిన్సిపాల్ సరళ



**పూడురు ,మేజర్ న్యూస్ (మే 19):** ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నేటితో గడువు ముగియనున్నట్లు తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సరళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పూడురు మండల పరిధిలోని ఎనికెపల్లి సమీపంలో గల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ,బైపిసి, సిఇసి,ఎంఈసి ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని హంగులతో కూడిన మౌలిక వసతులు తమ పాఠశాలలో ఉన్నట్లు తెలిపారు.

# నల్లా బిల్లులు మాఫీ చేయాలి

- హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ జిఎం సునీల్‌కు పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వినతి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే, 19):**
నల్లా బిల్లులు మాఫీ చేయాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ జిఎం సునీల్ ను కోరారు. ఈ మేరకు పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఆయనను ఆయా కాలనీ వాసులతో కలిసిన కొండల్ రెడ్డి సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు. అన్నోజిగూడ, ఇందిరానగర్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ, నారపల్లి, పోచారం, అన్ననగర్, వీకర్ సెక్షన్ కాలనీ లకు గత కొన్నాళ్లుగా మిక్స్ వాటర్ వస్తున్నాయని, బకాయి బిల్లులలో 50% మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ ఏఈ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, కెయం రెడ్డి, ధర్నబోయిన ఆనంద్ ముదిరాజ్, రాధారం మహేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించాలి

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 19):** కొడంగల్ మండలంలోని అప్పాయి పల్లి గ్రామ శివారులోని సర్వే నెం.19లో మెడికల్ కళాశాల కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులకు పూర్తి స్థాయి పరిహారం అందలేదని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాశాల కోసం భూములు ఇచ్చిన రైతులకు కాకుండా భూములు లేని ఇతరులకు పరిహారం అందించారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ హామీ మేరకు రైతులకు పూర్తి స్థాయి పరిహారంతో పాటు ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లు, రైతులపై పెట్టిన కేసులను ఎత్తయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు చింతకాయల జంగయ్య



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 19)**
కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు చింతకాయల జంగయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యేను పీరంపల్లి గ్రామానికి చెందిన కొందరు బిఆర్ఎస్ పార్టీ వ్యక్తులు కలిసి కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారని ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకుని వెళ్ళడం మంచిది కాదని హెచ్చరించారు. ఏ ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ వ్యక్తులు కాదని తెలిపారు.

# ఘనంగా శివ రామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

## ★ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 19): కందుకూరు మండలం పులిమామిడిలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా 4 వ రోజు సోమవారం వేద పండితుల మంత్రోచ్చరణలతో శివ, రామ,అంజనేయ స్వాముల విగ్రహలు,ధ్వజస్థభం ప్రతిష్టాపన కార్యక్మాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పాండుగౌడ్, మంగలి మల్లయ్య, వత్తుల శ్రీనివాస్, బుక్క పాండురంగారెడ్డి, రవి, నారాయణ, సాలయ్య, వెంకట్‌రెడ్డి,రాములు, చంద్రపాల్, శేఖర్, పాల్గొన్నారు.

★ప్రతి ఒక్కరి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వహకులు సబితాఇంద్రారెడ్డికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సనాన్మించి, జ్ఞాపికను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని, ఆధ్మాత్మిక చింతనతో ప్రశాంతత కలిగి ఉంటారని తెలిపారు. భవంతుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు మన్నె జయేందర్, నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆనేగౌని అంజయ్య గౌడ్,పొట్టి ఆనంద్, లచ్చ నాయక్, గంగాపురం గోపాల్‌రెడ్డి, ఆనేగౌని సంధ్యా దామోదర్ గౌడ్ సదానంద్ గౌడ్, సరికొండ వెంకటేష్ గౌడ్, తాంద్ర దేవేందర్, జంగయ్య, జి. సురేష్, మేఘనాథ్‌రెడ్డి, సామ మహేందర్‌రెడ్డి, బర్కం వెంకటేష్, దర్శన్‌రెడ్డి, వెంకటేష్, మహేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శప్రాయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య : సిపిఎం జిల్లా నాయకుడు ఎన్ రాజు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 19): కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అందరికీ ఆదర్శప్రాయుడని సిపిఎం జిల్లా నాయకుడు ఎన్ రాజు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య జీవితం కేవలం ఒక ప్రాంతాన్నే కాకుండా దక్షణ భారతదేశమంతా కమ్యూనిష్టు ఉద్యమాన్ని ప్రభావితం చేసిందన్నారు. వ్యవసాయ కార్మికులు, కూలీలు, రైతుల భూ సమస్యలు, ప్రజల జీవన విధానాల్లో మార్పు తేవడానికి ఆయన ప్రజలను చైతన్యపరచారని అన్నారు. దున్నేవాడిదే భూమి కావాలని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని వందల ఎకరాల భూములను రైతులకు పంఫిణీ చేశాడన్నారు. ఒక భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య తన భూమిని పేదలకు పంపి నిరాడంబర జీవితాన్ని గ డిపారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారాల కోసం 20 ఏళ్లపాటు పార్లమెంటు, అసెంబ్లీలో ఎంతో కృషిచేశాడన్నారు. ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతుందని వారిపై ఉద్యమం కోసం ఎర్రజెండా పార్టీల ఆద్వర్యంలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకువ చ్చి మోదీ ప్రభుత్వం రైతులకు భూమి లేకుండా చేయాలని కుట్ర చే స్తుందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసి నాలుగు లే బర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను హరించేలా చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వడ్ల చంద్రమోళి, శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, కావలిరాజు, కుర్మయ్య, మహ్మద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజి పార్కు మన అందరిది..



మణికొండ మేజర్ న్యూస్ (మే 19): నేతాజీ పార్కు మన అందరిది అని దానిని మన పరిశుభ్రంగా ఉంచుకుందామని నరేందర్ అన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్‌లోని నేతాజి పార్కులో వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పునర్నిర్మాణంలో సహకరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్‌నికి స్థానికులు ధన్యవాదాలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు -ఏంఈవో ఎల్ పురన్‌దాస్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 19) : ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు 5రోజులపాటు వృత్యాంతర శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎల్ పురన్‌దాస్ అన్నారు. సోమవారం మండల విద్యాధికారి కార్యాలయంలో డీఆర్‌పీలు, సీఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్లలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని, ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతుల్లో తెలుగు, ఇంగ్లీష్, మాథ్స్, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులపై శిక్షణ ఉంటుందన్నారు. డీఆర్ఫీల నుంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌పీలు, సీఆర్‌పీలు ఉన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది

## మాజీ సర్పంచ్ సురేఖ కరుణాకర్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే19): కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తుమ్మలూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతియని అన్నారు. ప్రజలకు ఉచిత బస్సు, రెండు వందల యూనిట్ల ఉచిత కరేంట్ ,రుణామాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ ఛైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఏళ్ల సంగారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాములు, రత్నం,వెంకటేష్, చోటు, సురేందర్‌రెడ్డి, శ్రీహరి పంచాయితీ కార్యదర్శి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# కాచవాని సింగారంలో అసంఘటిత కార్మికుల ప్లాట్లకు వెంటనే పొజిషన్ ఇవ్వాలి : ఆర్. కృష్ణయ్య

● పట్టాలు ఇచ్చి 20 ఏళ్లు గడిచినా...
స్థల స్వాధీనం కల్పించని ప్రభుత్వం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,19):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని కాచవాని సింగారం గ్రామంలో 2004-2005లో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలపై ఇప్పటికీ పేదలు భూమిని స్వాధీనం చేసుకోలేక నిరాశలో ఉన్నారని, తక్షణమే పొజిషన్ ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట అసంఘటిత కార్మికులు, సంఘాల ప్రతినిధులతో కలిసి ధర్నా నిర్వహించారు.

**వందలాది మంది ధర్నాలో పాల్గొనగా...**

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ "పట్టాలు ఇచ్చిన ప్రభుత్వమే భూమిని అప్పగించకపోవడం తీవ్ర అన్యాయం. 1500 మంది పేదలు రెండు దశాబ్దాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం లేదు. ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం," అని హెచ్చరించారు.

**పేదల పోరాట ఫలితమే ఆ పట్టాలు**

2002-2004 మధ్య ఉప్పల్ మండలం పత్తులగూడలో గుడిసెల్లో నివసిస్తూ జీవించిన అసంఘటిత కార్మికుల కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం జరిగింది. తత్ఫలితంగా అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి, సర్వే నెం.66లో ప్రభుత్వ భూమిని కేటాయించి, 1500 మందికి పట్టాలు మంజూరు చేశారు. అయితే ఇప్పటి వరకూ పొజిషన్ ఇవ్వకపోవడం పట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

ధర్నా అనంతరం కలెక్టర్ గౌతంని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్, గుడిసె వాసుల సంఘం అధ్యక్షుడు రవి, నేతలు యువజన సంఘం అంజి,నవీన్, అనంతయ్య, సోమయ్య, వెంకన్న, ఉపేందర్, నాగరాజు, చిన్నబాబు, విష్ణు, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇంట్లోకి ఆశ్రయమిస్తే ప్రాణం తీశాడు

● మహిళ హత్య కేసులో వీడిన మిస్టరీ ● మహిళ హత్య వివరాలు వెల్లడించిన డీసీపీ నంద్యాల కోటిరెడ్డి



మహిళా హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ నంద్యాల కోటిరెడ్డి

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 19) :** పరిచయమున్న మహిళ కుమారుడు పని లేకుండా జులాయిగా తిరుగుతున్నాడని పని చూపిస్తానని చెప్పి తన ఇంట్లో ఆశ్రయం ఇవ్వడమే ఆమె ప్రాణాల పాలిట శాపంగా మారింది. నగల మీద కన్నేసిన ఆ యువకుడు మహిళను దారుణంగా హత్య చేశాడు. ఈ నెల 16న మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లిలో జరిగిన ఒంటరి మహిళ హత్య కేసును మేడ్చల్ పోలీసులు ఛేదించారు. సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ నంద్యాల కోటిరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. వికారాబాద్ కు చెందిన దాసరి లలిత అలియాస్ లక్ష్మి (50) మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కిష్టాపూర్ వైన్స్‌లో స్వీపర్ గా పనిచేస్తూ అత్వెల్లి గ్రామంలో నివాసముంటుంది. మృతురాలికి దిల్సుఖ్ నగర్ లో నివాసముండే కటికే లావణ్యతో పరిచయం ఉంది. వీరిద్దరూ గతంలో ఒకే చోట పని చేశారు. లావణ్య స్వస్థలం కామారెడ్డి జిల్లా లింగంపేట్ గ్రామం కాగా తన కుమారుడు పని పాట లేకుండా జులాయిగా తిరగడంతో ఈ నెల 15న మేడ్చల్ లో లక్ష్మి వద్దకు తీసుకువచ్చి పని చూపించాలని కోరింది. ఆ రోజు సాయంత్రం ముగ్గురు కలిసి కల్లు తాగారు. ఆ తర్వాత లావణ్య దిల్సుఖ్ నగర్ వెళ్లిపోగా, లక్ష్మి రాకేష్ ను తీసుకొని ఇంటికి వెళ్లింది. లక్ష్మి ఒంటిపైన ఉన్న నగల మీద కన్నేసిన రాకేష్ ఆమెను కూరగాయల కత్తితో గొంతు కోసి హతమార్చాడు. ఆ తర్వాత ఆధారాలు లేకుండా మృతదేహంపై చీరలు వేసి నిప్పంటించి వెళ్లిపోయాడు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. నిందితుడు వద్ద రూ.53వేల విలువ చేసే నగలు, స్వాధీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో ఏసీపీ శంకర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ, ఎస్సైలు మన్మధరావు, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 19):** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. సోమవారం కొడంగల్ మండలంలోని కస్తూరు పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సీసి రోడ్డు పనులు ప్రారంభించారు. మండలంలోని గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోట్రికే అశోక్, ఉపాధ్యక్షుడు వైస్ లక్ష్మణ్ గౌడ్, సీనియర్ నాయకులు దాసరి భీమప్ప, పుష్పల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చాకలి అశోక్, యం.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు తాండూరు నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం...

▸ అభివృద్ధి,సంస్థగత ఎన్నికల గురించి చర్చ
▸ హాజరు కానున్న ఎమ్మెల్యే

**తాండూరు, మేజర్ న్యూస్ (మే 19):** తాండూరు నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నేడు మంగళ వారం నాడు ఏర్పాటు చేశారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు మధ్యాహ్నం మూడు గంటలకు ఈ సమావేశంను ఏర్పాటు చేశారు.నియోజక వర్గం లోని తాండూరు టౌన్ తో పాటు, తాండూరు, పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, కోట్ పల్లీ, మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులకు సమాచారం అందించారు.ఈ సమావేశంకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంస్థగత నిర్మాణం, తదితర అంశాల గురించి చర్చించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...



**దోమ, మేజర్ న్యూస్ (మే 19):** దోమ మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామం రాజు మమత వివాహం సోమవారం ఎస్ జి గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల నాగిరెడ్డి, పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, దోమ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గుర్మిట్కల్ మల్లేశం, శశిధర్ రెడ్డి లింగన్ పల్లి బిఆర్ఎస్ నాయకులు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక ధృడత్వం, మానసిక ప్రశాంతత




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే,19):** క్రీడలతో శారీరక ధృడత్వం, మానసిక ప్రశాంతత పెంపొందుతుందని ఘట్‌కేసర్ సీనియర్ నాయకులు నందం గణేష్ బాబు కుమారుడు నందం సేతు అన్నారు. ఘట్‌కేసర్ లోని గురుకుల మైదానంలో సోమవారం సేతు ఆధ్వర్యంలో ఎలైట్ ఫుట్బాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సేతు మాట్లాడుతూ వేసవి సెలవులతో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు దృష్టి సారించేందుకు సొంత ఖర్చులతో టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. విజేతలకు నగదు బహుమతిని ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదోడికి నెరవేరుతున్న సొంతింటి కల

★జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 19): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండలం బాచుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్దిదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం కప్పాటి మాట్లాడుతూ... గత పది సంవత్సరాలలో నుండి మహేశ్వరం నియోజకవర్గంలోని పేదలు సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని అన్నారు. గల పాలకుల అసమర్ధ పాలన వల్ల మహేశ్వరం నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కందుకూరు మండలానికి మచ్చుకైనా ఒక్క డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళు కూడ నిర్మించలేదన్నారు. తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. అప్పుల రాష్ట్రంగా మార్చిన కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలోనే సీఎం రేవంత్‌రెడ్డి సహకారం, మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషితో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని పాండురంగారెడ్డి తెలిపారు.కేఎల్ఆర్ సహకారంతో పేదోళ్ల సొంతింటి కల నెరవేరుతున్న వేళ గ్రామానికి 23 ఇండ్లు మంజూరు కావడంతో ఇళ్ళ నిర్మాణంపై అవగాహన కల్పిండం జరిగిందన్నారు. సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెవులపల్లి కృష్ణ, మలగల్ల విజయ్,కొంతం యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్,నవీన్ గౌడ్, కుమార్,రాజశేఖర్, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గత పది సంవత్సరాల క్రితం మండలలను ఏర్పాటు చేసింది. కాని ప్రభుత్వ బిల్డింగులను మర్చింది

## - బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ ప్రైవేటు బిల్డింగ్‌లలో నే కార్యాలయాలు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:20): సోమవారం నాడు చౌదరి గూడెం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రము పల్లి రాజు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పార్టీ పేరుకే కొత్త మండల లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకొంది అని ఆయన అన్నారు. ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయాన్ని కూడా నిర్మించలేదు అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రైమరీ హెల్తుసెంటర్ ను మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ మంజూరీ చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పది సంవత్సరాలు గా పాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వ మాజీ ముఖ్య మంత్రి కె సి ఆర్ చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఆయన చెప్పే మాటలు అన్ని భూటకపు మాటలని ప్రజలకు తెలిసిపోయింది అని రాజు తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి కి 2 కోట్ల 50 లక్ష ల రూపాయల తో నిర్మాణానికి ప్రొసీడింగ్స్ వచ్చిందని ఆయన తెలిపారు. ఇంకా ఈ మండలానికి పోలీస్ స్టేషన్. ఎమ్మార్ ఓ కార్యాలయం. లైబ్రేరీ. మార్కెట్ యార్డ్. మండల పరిధిలోని కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీ ల కు అతి తొందరలోనే అనుమతులు వస్తాయని రాజు తెలిపారు. త్వరలోనే మన బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మన ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా భూమి పూజ చేస్తారు అని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా పాలనా కాలంలో నీ మాజీ ముఖ్య మంత్రి కె సి ఆర్ రైతులు వరి సాగు చేస్తే ఉరి అని అన్నాడని ఆయన గుర్తుచేశారు.



ఈ ప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి కీంట వడ్ల కు 2320/. మద్దతు ధర తో పాటు.500/. రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు. ప్రతి రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి. మాజీ సర్పంచ్ బాల్ రాజు. దామోదర్. మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. పద్మారం నర్సింహులు. తుంపల్లి బోయ రామచంద్రయ్య. అప్సర. రామకృష్ణ. రవికుమార్. ధీమా రాజేష్. ఆజం పటేల్. అర్షదు పటేల్. బంగారు అంజయ్య. వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే19): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందెల కృషి చేస్తారని మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య అన్నారు. సోమవారం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు 52 మంది లబ్ధిదారులకు తహశీల్దార్ సైదులుతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీయని, ప్రజా పాలనలా కాకుండా ప్రజా ప్రభుత్వంగా కొనసాగుతుందని అన్నారు.పేద వాడు సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు.ఇండ్ల నిర్మిణం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలను అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆవుల యాదయ్య, గల్లా యాదయ్య,ఆవుల రఘుపతి, రమేష్ గౌడ్, చంద్రమోహన్, భాస్కర్,రాజేందర్, బాల్‌రాజ్, షఫి,మల్లేష్, రాజుగౌడ్,శ్రీను, పంచాయితీ కార్యదర్శి నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ దైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకోవాలి

## -మడికట్టు గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ అవిష్కరణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 19) ః నేటి యువత ఛత్రపతి శివాజీ దైర్య సహసాలను ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల సహకారం సంఘం ఛైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, ప్రముఖ వక్త, సిదార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయదేవ్ అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి అనుబంధ గ్రామమైన మడికట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ మహారాజ్ హైందవ జాగృతికి, భారతీయుల హిందూ సంరక్షణకు ఎంతో కృషి చేశారన్నారు. అనేక యుద్ధాలు చేసి హిందూ సామ్రాట్‌గా పేరు తెచ్చుకున్నారని, మహావీరుడు ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. హిందూ సంస్కృతి హైందవ ధర్మరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు ఛత్రపతి శివాజీ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన పోరాట స్పూర్తిని యువతీ,యువకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కులమతాలకతీతంగా శివాజీ మహారాజ్ సిద్ధంతాన్ని, పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మల్లేష్, నరేష్ తదితరులు ఉన్నారు.

# చౌదరి గూడెం మండ లానికి చెందిన జబ్బార్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ చేక్ అందజేత



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:20): మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్ కు 60000/. వేల సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను సోమవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రం పల్లి రాజు చేతుల మీదుగా జబ్బార్ కు సి ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్ ను అందీవడం జరిగి నట్టు రాజు తెలిపారు.%ఆ% ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్.%జూ% పద్మరం నర్సింలు. అమృతం దామోదర్. తుంపల్లి బోయ రామచంద్రయ్య రామకృష్ణ. హజా రలి. అప్సార్. ఎస్టీ సెల్ అధ్యక్షుడు చెందునాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

# సారస్వత పరిషత్తు ఉత్తమ గ్రంథ పురస్కారాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ సారస్వత పరిషత్తు 2025 సంవత్సరానికి వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు సోమవారం పురస్కారాలు ప్రకటించింది.పద్య/గేయ కవిత్వంలో డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన రాజు రచించిన 'నిరుడు కురిసిన నిప్పు- బల్మూరి కొండలరాయుడు' గ్రంథం, వచన కవిత్వంలో ఉదారి నారాయణ రచించిన 'మళ్లీ మనిషి లోకి' కవితా సంపుటి పురస్కారాలకు ఎంపికయ్యాయి.

# బైక్ ఢీకొట్టిన ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నందిగామ, మేజర్‌న్యూస్ (మే 19): నందిగామ మండలం చాకలిదాని గుట్టతాండ గ్రామపంచాయతి పరిధిలోని తాటిగడ్డ తాండలో నివాసం వుంటున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రం, బెంగళూరు, కుల్టీ గ్రామానికి ఇన్నర్‌దేవ్ సింగ్ (51) అనే వ్యక్తి ఈనెల 18న రాత్రి 9గంటల సమయంలో కొత్తూర్ నుండి రంగాపూర్ వెళ్తున్న ఎంహెచ్01ఏడి3713 నంబర్ గల బైక్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడం జరిగిందని నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపారు. గమనించిన స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఇన్నర్‌దేవ్‌సింగ్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 10గంటల 50 నిమిషాలకు మృతిచెందినట్లు సి.ఐ తెలిపారు. ఈ మేరకు మృతుడి కుమారుడు బాసన్‌సింగ్ ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ తెలిపారు.

# గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 19):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నల్గొండ జిల్లాకు చెందిన ఉగ్గి సైదులు జీవనోపాధి కోసం, అతని భార్య సరిత(25) ఇద్దరు పిల్లలతో కలిసి నలగొండ జిల్లా నుండి తుక్కుగూడకు వచ్చి నివసిస్తున్నారు. సైదులు టిఫిన్ సెంటర్ నడుపుతుండగా, అతని భార్య ఇంట్లో దర్జీ పని చేస్తుంది. ఈ నెల 17న తెల్లవారుజామున మూడు గంటలకు సైదులు ఇంట్లో లేడు.ఆ సమయంలో అతని పిల్లలు నిద్రపోతుండగా, అతని భార్య సరిత ఎలాంటి సమాచారం లేకుండా ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదు. సైదులు అతని భార్య కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతో అతని భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. అయితే అతని భార్యకు వంశి అనే వ్యక్తితో సంబంధం ఉందని, అతని భార్య వంశీతో ఫోన్ లో మాట్లాడేదని, తన భార్యను అతనే తీసుకెళ్లి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ, పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సైదులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరిలో దైవ భక్తి కలిగి ఉండాలి

★బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 19): ప్రతి ఒక్కరూ భగవంతుడి సేవా చేయాలని తద్వార మోక్షం లభిస్తుందని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండంలోని పులిమామిడిలో శివ, రామ, అంజనేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు సురసాని భూమిరెడ్డి, జిల్లా యువమోర్చ నాయకులు కళ్ళెం సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మండల కిసాన్‌మోర్చ అధ్యక్షుడు కళ్ళెం చెన్నారెడ్డి, చిలుకరఘునందన్, నర్సింహ, తాళ్ల నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధార్ అవస్థలు

- కొడంగల్ మండలంలో ఒకే కేంద్రంతో ఇబ్బందులు
- ' మరో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్




**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 19):** కొడంగల్ మండలంలో ఆధార్ సెంటర్ సేవలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మూడు సెంటర్ లను కొడంగల్ లో ఏర్పాటు చేయగా ఒక్కటి మాత్రమే సజావుగా పనిచేస్తుంది. మరోకటి సాంకేతిక కారణాల వల్ల మూత పడగా స్థానిక సంగమేశ్వర బ్యాంకు లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ కూడా మూత పడింది. ఉన్న ఒకే ఒక సెంటర్ వల్ల రద్దీ పెరుగుతోంది. ఆధార్ కార్డులో నమోదు అయిన వివరాల సవరణ, మార్పులు చేర్పులు, ఫోటో ఐడెంటీ, ఇతరత్ర వివరాలను సరి చేసుకునే సదుపాయం కేవలం ఆధార్ సెంటర్ లో మాత్రమే ఉండటంతో ఉన్న సెంటర్ కు రద్దీ పెరుగుతోంది. రోజుకు కేవలం 20 నుంచి 30 మందికి మాత్రమే ఆధార్ సేవలందించే పరిస్థితి ఇక్కడ నెలకొంది. మండలంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి ఆధార్ మార్పులు, చేర్పుల కోసం వచ్చే ప్రజలు తెల్లారుజాము నుంచి ఈ సెంటర్ వద్ద క్యూ కట్టాల్సిన దుస్థితి నెలకొంది. ప్రస్తుతం ప్రతీ విషయానికి ఆధార్ అనుసందానం చేయడంతో ప్రభుత్వ పథకాలు పొందాలన్న, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆధార్ కార్డు అనేది అత్యవశ్యకమైపోయింది. దీంతో ప్రజలు రైతులు, విద్యార్థులు, యువతీ యువకులు అంతా ఆధార్ సెంటర్ కు పరుగులు తీస్తున్నారు. అందుబాటులో ఆధార్ సెంటర్ సేవలు లేకపొవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మండల ప్రజల ప్రయోజనం కోసం కొడంగల్ పట్టణ పరిసర ప్రాంతాల్లో మరో నాలుగు ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పలు పార్టీల నాయకులు కూడా కొడంగల్ పట్టణంలో ఆధార్ సెంటర్ లను పెంచాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (మే 19):**
దోమమండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్దతాండమాజీ ఎంపీటీసీసభ్యుడు నేనావత్ భీమ్లా నాయక్ తనయుడు వివాహ వేడుకలోపాలుగొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బంగ్లా యాదయ్య గౌడ్,సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధర్మ జాగరణ శ్రీ శ్రీ జరుప్లా కిషన్ స్వామి,ఆర్ఐ రవి కుమార్ నాయుక్,నేనావత్ శంకర్ నాయక్,రాజేందర్ నాయక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

## జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 19):** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు పకడ్బ%శీ%దిగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. జిల్లా ఇంటర్ నోడల్ అధికారి అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన చీఫ్ సూపరింటెండె%శీ%ట్లు,అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ..... అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహిస్తున్నందున దానికనుగుణంగా విద్యార్థుల కోసం ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లో మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు 2 సెషన్ల లో నిర్వహిస్తున్నందున అంతరాయం లేకుండా విద్యుత్తు అందించడానికి సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పార్సెల్స్ కోసం తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్ల కోసం సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించినట్లయితే కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహిస్తామని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో మంచి నీటి



సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రం లోకి సెల్ ఫోన్స్, రిస్ట్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లలకు అనుమతి లేదన్నారు.జిల్లా లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధి లో 20 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం జనరల్ లో 5217, ఒకేషనల్ లో 457 ద్వితీయ సంవత్సరం జనరల్లో 2071, ఒకేషనల్లో 314 విద్యార్థులు హాజరువుతున్నారని అన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా విద్యార్థుల తల్లి దండ్రులు సహకరించాలన్నారు. విద్యార్థులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళ నుండి హాల్ టిక్కెట్లు పొంద వచ్చునని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, సత్తయ్య, ఫ్లైయింగ్ స్క్వాడ్ మెంబర్ కుమార స్వామి, ప్రిన్సిపాళ్ళు సురేశ్వర స్వామి, వెంకటేశ్వర రావు, సీ ఎస్ లు,ఏ సీ ఎస్ లు , డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు,కస్టోడియన్లు, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబర్లు,వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ

- మోమిన్ పెట్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషా కిరణ్

**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 19 ):**
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, కాలేజీలలో చదువుతున్న,చదువు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మోమిన్ పెట్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషా కిరణ్ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షినిగ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందన్నారు. 18 నుండి 25 సంవత్సరాలు వయసు కలిగిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు శిక్షణకు అర్హులు అన్నారు. జూన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా 239 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులతో పాటు, చదువు పూర్తి చేసుకున్న విద్యార్థుల సైతం నిబంధనల ప్రకారము శిక్షణకు అర్హులన్నారు. అనంతరం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ ,పాలిటెక్నిక్ ,డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులతో పాటు చదువు మధ్యలో మానేసి 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలు వయసు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు మోమిన్ పెట్ గురుకుల పాఠశాల, కాలేజీలో ఈ నెల 22 వరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరని, పూర్తి వివరాలు పాఠశాలను సంప్రదించాలన్నారు.

# మేడ్చల్‌లో మరో హత్య

- అందరూ చూస్తుండగానే దారుణం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 19) :**
మేడ్చల్ లో మద్యం మత్తు ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. ఓ వ్యక్తి తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండగా సర్ది చెప్పిన సమీప బంధువును మరుసటి రోజు దారుణంగా హతమార్చాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కన సరస్వతీ నగర్ లో గుజరాత్ కు చెందిన సోలంకి మోతిలాల్ (43) అద్దె ఇంట్లో ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అదే చోట మరో ఇంట్లో మేనత్త కొడుకు శంకర్ (35) నివాసం ఉంటున్నాడు. శంకర్ ఆదివారం మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవపడి సమీపంలోని రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫామ్ మీద పడుకున్నాడు. ఇది గమనించిన మోతిలాల్ మరో వ్యక్తితో కలిసి శంకర్ వద్దకు వెళ్లి నచ్చచెప్పి ఇంటికి తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగింది. మరుసటి రోజు సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో మోతిలాల్ పనికి వెళ్లేందుకు సిద్ధమై పనిమీద పక్కనే ఉన్న బంధువుల ఇంటికి వెళ్తుండగా శంకర్ రాత్రి జరిగిన విషయాన్ని మనసులో పెట్టుకొని దుర్భాషలాడడం ప్రారంభించాడు. ఈ విషయాన్ని అతడి తల్లికి చెబుదామని వెళుతుండగా ఆవేశంతో శంకర్ వెనుక నుంచి వచ్చి మోతిలాల్ ను కత్తితో కడుపులో విచక్షణారహితంగా పొడిచాడు. స్థానికులు అరుస్తూ అతనిని అడ్డుకోగా, అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన మోతిలాల్ ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య మీనా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మృతికి సంబంధించి వివరాలు సేకరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ

సూర్య
www.suryaa.com



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్....



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 19):** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సోమవారం వికారాబాద్ జిల్లా దోమ మండలం బొమ్మపల్లి మరియు దోమ మండలం లోని వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు. వికారాబాద్ జిల్లాలోని 128 వరి కొనుగోలు కేంద్రాలకు 20 లక్షల గోన సంచులను సరఫరా చేయడం జరిగిందని, అనగా సుమారుగా 75 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యము కొనుటకు సరిపోతుందని, ఇప్పటివరకు మన జిల్లాలో 33,226 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన 33,226 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమునకు గాను 48 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మన జిల్లాలో 1.40 లక్షల గోన సంచులు బఫర్ గోడౌన్ నందు అందుబాటులో ఉన్నవని, రైతుల పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులను మరియు లారీలను అందుబాటులో ఉంచటం జరిగిందని తెలియజేస్తూ, రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యమును తాలు, చెత్త మరియు తేమ శాతం వచ్చిన వరి ధాన్యమును వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాల్సిందిగా ఆయన కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా యంత్రాంగం అంతయు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ తనిఖీల లో ఏ ఎస్ ఓ తుక్య నాయక్, డిటి సివిస్ గణేష్ పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆరవ వార్షికోత్సవ వేడుకలు



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 19): శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంతో పాటు చండీ హోమం, నవగ్రహ ప్రతిష్టాపన, అభయాంజనేయ స్వామి విగ్రహం, నాగదేవత, శ్రీ సుబ్రమణ్య స్వామి విగ్రహాలు శ్రీశ్రీశ్రీ తోగుట మాధవ నంద సరస్వతీ స్వామి కరకములతో యంత్రాలతో విగ్రహ ప్రాణ ప్రతిష్టాపనలు శిఖర ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు, శ్రీ విజయ గణపతి దేవాలయ కమిటీ సభ్యులు, వాసవి కన్యకా పరమేశ్వరి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు భక్తులందరూ అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ వినయ్ రెడ్డి, ప్రధాన అర్చకులు చంద్ర శేఖర్, దేవాలయ అర్చకులు రాజేష్ శర్మ, సభ్యులు రామ్‌రెడ్డి, రాజేందర్, గాల్ రెడ్డి, బాబురావు, రాములు నాయక్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య, మల్లేష్, పాండు రాజ్, వంశీ, రాధాకృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మాఫియా పిల్లర్లతో

### తయారు చేస్తున్న స్థలం పరిశీలన



**జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:20):** మండల పరిధిలోని గాలిగుడా శివారులో అక్రమ ఇసుక మాఫియా గుట్టు రట్టయింది. సోమవారం నాడు స్థానిక పోలీసులు. తహశీల్దార్ సిబ్బంది తనకి చేశారు.i ఇసుక పిల్ల అర్ సహాయంతో ఇసుకను తరలిస్తున్నారు. ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గాలిగూడ గ్రామానికి చెందిన దివిటీ శ్రీను. వెంకటేశ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు. అక్రమ ఇసుక మాఫియా పై కటినంగా చర్యలు తీసుకుంటామని ఆయన ఎస్ ఐ విజయ్ తెలిపారు.

## పీరంచెరువు ఎల్లమ్మ, పోచమ్మ, శ్రీ కాశీ విశ్వేశ్వర

## దేవాలయ హర్షహోత్సవ వేడుకలు



ఆలయాన్ని దర్శించుకున్న పూలపల్లి కృష్ణారెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 19): పీరంచెరువులో శ్రీ ఎల్లమ్మ పోచమ్మ, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం హర్షహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అమ్మవారిని ద ర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్, కాంగ్రెస్ పార్టీ శాంతినగర్ మాజీ వార్డు సభ్యులు శ్రీను ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట విష్ణు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన

## 5 క్వింటల్ రేషన్ బియ్యం పట్టివేత

▸▸ కుల్కచర్ల ఎస్ఐ వి.రమేష్



పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 19)**
ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధంగా అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా, నిల్వ చేసిన కఠిన చర్యలు తప్పవని కుల్కచర్ల ఎస్ఐ వి.రమేష్ తెలిపారు. చౌడపూర్ మండల కేంద్రంలో సోమవా రం విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి చౌడపూర్ గ్రామానికి చెందిన చించేట్టి చంద్రశేఖర్ (32) తన గోదాంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ సప్లై వారికి అందజేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## పూడూరులో మైసమ్మ తల్లి జాతరలో

## పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

○ రైతులకు సమృద్ధి వర్షాలు, ప్రజలకు శాంతి కలగాలని అమ్మవారిని ప్రార్థన



అమ్మవారిని దర్శించుకున్న ఈటల

**షామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 19):**
మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సోమవారం పూడూరు గ్రామంలో నిర్వహించిన మైసమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ ఏడాది శుభవర్షాలు కురిసి రైతులందరూ ఆనందంగా ఉండాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి చేకూరాలని మైసమ్మ తల్లిని కోరుకున్నాం" అని తెలిపారు. జాతర కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. ఎంపీ ఈటల రాజేందర్‌ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# రామాలయ భూములలో కట్టడాల కలకలం

- సర్వే నెం.216, 217లో గోడౌన్ నిర్మాణాలు
- తూమ్కుంట లో దేవాదాయ శాఖ భూముల ఆక్రమణపై కలెక్టరేట్ ఎదుట ఆందోళన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,19):**
తూమ్కుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామచంద్రస్వామి దేవాలయ భూములపై అక్రమ కట్టడాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న సుమారు 1400 ఎకరాల భూముల్లో, సర్వే నెంబర్లు 216, 217లో ప్రస్తుతం గోడౌన్ నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
ఈ నేపథ్యంలో గ్రామస్థులు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. "దేవస్థాన భూమిని కాపాడటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్‌లో ఈ భూములన్నీ ఆక్రమించబడే ప్రమాదం ఉంది. ఇప్పుడే చర్యలు తీసుకోవాలి" అంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఆలయ ఈవో, మండల తహశీల్దార్‌లకు తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశించాలని రవీందర్ గౌడ్ కోరారు. ఈ అక్రమ నిర్మాణాలపై అధికారులు స్పందించి నిర్మాణాలు



ప్రజావాణిలో ఆలయ భూములపై అధికారులకు వివరిస్తూ వినతిపత్రం అందజేత

నిలిపివేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విన్నవించారు. గ్రామస్తుల ఆందోళనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఘటనపై విచారణ జరిపి, దేవాదాయ శాఖ భూములపై చేపట్టిన నిర్మాణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం.

# పిర్యాదులపై స్పందనతోనే ప్రజల్లో నమ్మకం : అదనపు కలెక్టర్ హరి ప్రియ

**మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రజావాణికు 66 ఫిర్యాదులు స్వీకరణ**



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న అదనపు ఇంచార్జ్ కలెక్టర్ హరి ప్రియ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే,19):**
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌ను ఆశ్రయించారు. ఇక్కడ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 66 ఫిర్యాదులు అందాయి. ఇంఛార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి వచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ మాట్లాడుతూ "ప్రజలు ఎంతో నమ్మకంతో వస్తున్న ఈ వేదికపై అధికారులు తక్షణ స్పందన చూపిస్తూ, సమస్యలను వేగంగా పరిష్కరించాలి. ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి" అని తెలిపారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా, ప్రాధాన్యతనిస్తూ ప్రతిదీ పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా విని, అధికారులకు తగిన మార్గనిర్దేశం చేయడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతుందన్నారు.



ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన సంబంధిత అధికారులు

# ఆరు సంవత్సరాల బాలుడి నుంచి తొంబై ఏళ్ల వృద్ధులు సైతం ఎదో ఒక క్రీడ ఆడటం వలన వారు మానసికంగా దృఢంగా ఉంటారు

**: అఖిల భారతీయ సంఘటన మంత్రి మానేనియా ప్రసాద్ మహంకార**

- తెలంగాణ ప్రాంత క్రీడాభారతి నూతన ప్రాంత కమిటీ

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 19) :**
ఆరు సంవత్సరాల బాలుడి నుంచి తొంబై ఏళ్ల వయసున్న వృద్ధులు సైతం ఎదో ఒక క్రీడ ఆడటం వలన వారు మానసికంగా దృఢంగా ఉంటారని అఖిల భారతీయ సంఘటన మంత్రి మానేనియా ప్రసాద్ మహంకార అన్నారు. ఈ సందర్భంగా అర్హులైన క్రీడాకారులకు క్రీడా కేంద్రం తరఫున మంచి శిక్షణ ఇచ్చి నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడించటంతో పాటు చాలా క్రీడల్లో అనేక మంది క్రీడాకారులు డూఫింగ్ అని లంచాలు తీసుకుని పట్టుబడుతున్నారని అన్నారు. లంచం తీసుకోకుండా అర్హులైన వారిని సైతం క్రీడల్లో ఆడించడానికి ఆర్థిక స్తోమత లేక వెనుకబడిపోతున్నారని తెలిపారు. ఆర్థిక స్తోమత లేక అర్హులైన వారికి క్రీడాభారతి తరపున ప్రోత్సాహం అందించి ఆర్థిక సహాయాన్ని చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు దివ్యాంగులకు సైతం ఏదో ఒక ఆటలలో ప్రావీణ్యం పొందేటట్టు చేయటం వల్ల దేశంలో ఉన్నటువంటి క్రీడలలో రాణించగలుగుతున్నారని అన్నారు. క్రీడలలో అనేక రకాలైన అసోసియేషన్స్ ఉంటాయని వాటినన్నింటిని ఒక్క తాటిపైన తీసుకొచ్చి దేశం యొక్క ఔన్నత్యాన్ని, దేశ గౌరవాన్ని ప్రపంచ దేశాల్లో చూపించడమే క్రీడా భారతీయ యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత కార్యవర్గ సభ్యులు ఎర్ర నర్సింగ్, ప్రాంత ప్రచారక్ సభ్యుడు శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ ప్రాంత క్రీడాభారతి కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, కార్యదర్శులు బట్టికాడి హనుమంత్ రావు, కార్యదర్శి బాబులాల్ జైన్, బీటీ కన్నయ్య, సభ్యులు వర్మ, కృష్ణారెడ్డి, శ్వేతాజీ, బందర్, కోశాధికారి నరేంద్ర కృష్ణ లు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కి

# దరఖాస్తుల ఆహ్వానం

- మే 26వ తేదీ వరకు గడువు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మే,19):**
బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద 2025-26 విద్యాసంవత్సరానికి ఎంపికైన విద్యార్థులకు బోధన కల్పించేందుకు ప్రైవేటు పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్ తెలిపారు. ఈ పథకం కింద 1వ తరగతికి డే స్కాలర్ విద్యార్థులకై రూ.28,000, 5వ తరగతికి రెసిడెన్షియల్ విద్యార్థులకై రూ.42,000 చెల్లించనున్నట్లు చెప్పారు. ఇందులో ట్యూషన్ ఫీజు, హాస్టల్ వసతి, ఉచిత భోజనం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్‌లు వంటి సదుపాయాలు ఉంటాయని వివరించారు. ఆసక్తిగల ప్రైవేటు పాఠశాలలు మే 26వ తేదీ లోపు తమ దరఖాస్తులను జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాల్సిందిగా ఆయన సూచించారు.



జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి.జి. వినోద్ కుమార్

## ఈ నెల 29న శ్రీ నంబిగురు స్వామి మఠం

# భూముల కౌలు హక్కు వేలం పాట

- ఈఓ టి. నరేందర్

**నవాబ్ పెట్ మేజర్ న్యూస్ (మే 19 ):**
ఈ నెల 29 వ తేదీ రోజున శ్రీ నంబిగురు స్వామి మఠం భూముల కౌలు హక్కు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ నరేందర్ పేర్కొన్నారు. నవాబ్ పేట్ మండలం, చిట్టిగిద్ద/ తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గల శ్రీ నంబిగురు స్వామి మఠం యొక్క వ్యవసాయ భూములు సర్వే నెంబర్ 406(04.02), సర్వే నెంబర్.407 (17.19), సర్వే నెంబర్. 491( 26.04) మొత్తం (60.14) అరవైఎకరాల పద్నాలుగు గుంటల భూమిని (3) సం.లు వ్యవసాయము చేసు కొనుట గురించి కౌలుకు ఇచ్చుటకు తేది 29.05.2025 గురువారం రోజు ఉ,, 11.00 లకు శ్రీ నంబి గురు స్వామి మఠం ప్రాంగణం లో కౌలు హక్కు వేలం పాట జరుప బడును అని తెలిపారు. పాల్గొనువారు రూ 5000/- లు డిపాజిట్ చేసి కౌలుహక్కు వేలం పాట లో పాల్గొనాలన్నారు. హక్కు పొందని వారికి డిపాజిట్ రూపాయలు వాపసు ఇవ్వ బడునని తెలిపారు. ఆసక్తి గల వ్యవసాయ దారులు,రైతులు కౌలుహక్కు వేలం పాట లో పాల్గొనాలని సూచించారు.

# సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేయాలి

**: ప్రొఫెసర్ శ్రీదేవి,ఏఓ రవికుమార్**

- లక్ష్మాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే ,19):**
సేంద్రీయ పద్ధతిలోనే పంటలు సాగు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు. సోమవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. యూరియా వాడ కం, పంట మార్పిడి, చెట్ల పెంపకం, నీటి యాజమాన్యం, రసాయనిక మందుల వాడకం గురించి శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. పంట చీడుపీడలు, యజమాన్యం, విత్తన ఎంపిక, నేల యాజమాన్యం, భూసార పరీక్ష వంటి పలు అంశాలపై చర్చించి సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విద్యార్థులు కే. భార్గవి, దివ్య, మండల వ్యవసాయ అధికారి రవికుమార్, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, సింగం కృష్ణ మూర్తి, బండి జగన్నాథం, వై. చితయ్య గౌడ్, బండి రవి, కిసరి వెంకటేష్, ఎన్. హరి కృష్ణ, గ్రామస్తులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.